# అక్షయ బీజము ద్వారా తిరిగి జన్మించుట

## Born Again of Imperishable Seed 1 Pet. 1:23

ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు.
యోహాను 3:5

దేవుని రాజ్యమును ప్రకటించుట. అపొ. కార్య. 20:25
దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట. 20:21
ఈ జీవమును గూర్చిన మాటలన్నియు ప్రజలతో చెప్పుడి.
5:20

అపొ. కార్య. 20:21
విశ్వాసము
మారుమనస్సు

అపొ. కార్య. 26:18 వారు చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపుకును.

యేసుక్రీస్తునకు శత్రువులు. 2:35
మూర్ఖులగు ఈ తరమువారు. 2:40
దుష్ట మార్గములు. 3:6

మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను.
అపొ. కార్య. 2:47.

**బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను.** అపొ.కార్య.22: 16

ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. అపొ. కార్య. 8: 38

క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందు టకై ఆయనతో కూడ పాతి పెట్టబడితిమి. రోమా6:3,4

గలతీ. 3:26-29 చూడండి.

వారు చీకటిలోనుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పెను. అపొ. కార్య. 26:18

వారు నీళ్ళలో నుండి వెడలివచ్చినప్పుడు... నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను. అపొ. కార్య. 8:39

ఆయన అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. కొలొస్స. 1:13

మీరు మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయము లలో నీతిమంతులుగా తీర్చబడలేక పోతిరో ఆ విషయము లన్నిటిలో, విశ్వసించు ప్రతివాడును ఈయనవలననే **నీతిమంతుడుగా తీర్చబడునని**యు మీకు తెలియుగాక. అపొ. కార్య. 13:39.1 యోహాను 1:7 చూడండి.

## క్రొత్త జన్మ మరియు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు సిద్ధాంతములు

సంఘములోని ఒక సభ్యునిచేత అతని లేదా ఆమె వ్యక్తిగత సువార్తీకరణ కొరకు ఈ పటము ఉపయోగించబడుటకై తయారుచేయబడినది. ఒకని క్రొత్తజన్మకు సంబంధించి విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను బోధించటమే దీని ఉద్దేశము.

దేవుని కృప యొక్క కొనసాగు ప్రవాహము సిలువపై, యేసు చేసిన త్యాగమందున్న మన విశ్వాసము మీద ఆధారపడి క్రైస్తవులచే పొందబడుతుంది. దేవునిచేత నీతిమంతులుగాను మరియు పరిశుద్ధులుగాను లెక్కించబడుట కొనసాగడం అనేది క్రొత్తజన్మకు నీతిమంతులుగా తీర్చబడుటను కలుపడం ద్వారా సంపూర్తి చేయబడు తుంది. "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతు లముగా తీర్చబడుటకై లేపబడెను." (రోమా 4:25)

మన క్రొత్త జన్మ ప్రక్రియలలో మానవుని భాగమును పటము నొక్కి ఒక్కాణిస్తుంది. క్రొత్త జన్మనందలి మానవుని భాగము విశ్వాసము మరియు మారు మనస్సు (పటము చూడండి). దేవుడు మిగిలిన ఇతర భాగములన్నిటిని సమకూర్చాడు -అవి యేసు రక్తము మరియు బైబిలు ఆచరణ పూర్వకమైన బాప్తిస్మము కొరకైన నీళ్లను ఏర్పరిచాడు. క్రొత్తజన్మనందలి మానవుని అతని లేదా ఆమె భాగము విశ్వాసముద్వారా నీతిమంతు లుగా తీర్చబడుటలో క్రైస్తవుని భాగమైయున్నది. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు సిద్ధాంతము కేవలం క్రైస్తవులకు మాత్రమే ఉన్నది. మన విశ్వాసముచేతను మరియు క్రీస్తునందు అది బలపడుచూ కొనసాగడంచేతనూ మనము నీతిమంతుల ముగా లెక్కించబడుతున్నాము (1 యోహాను 1:7). ఇది మనకు దైవత్వముతో సమాధాన కరమైన సహవాసమును ఇస్తుంది (రోమా 5:1). మనము మారుమనస్సు పొందుటకు కొనసాగించు వైఖరిని కలిగియుండటాన్ని బట్టి మనము దేవుని దృష్టిలో పరిశుద్ధులమై యున్నాము (రోమా 6:19-23).

మన విశ్వాసమును బట్టి మనల్ని నీతిమంతులుగా చేయుచున్న కృప దేవుని నీతికి మనము దాసులమైయుండాలని కోరుతుంది (రోమా 6:16). మారుమనస్సు వైఖరిని నిర్వర్తించడానికి మనకున్న ఇష్టతను బట్టి క్రైస్తవులైన మనము పరిశుద్ధులము. ఇది విశ్వాసము మరియు మారుమనస్సు రెండిటి యొక్క బైబిలు నిర్వచనమును కోరుతుంది. నీతిమంతులుగా తీర్చబడుటలో మన కొరకు పనిచేసే విశ్వాసపు నాణ్యత యాకోబు 2:18-24లో అబ్రాహాము యొక్క విశ్వాసమును గూర్చి అధ్యయనం చేయడం ద్వారా అర్థము చేసుకొనబడుతుంది. అప్పటికే అబ్రాహాము కలిగియున్న విశ్వాసమును దేవుడు ఎలా పరీక్షించాడో దయచేసి గమనించండి. అబ్రాహాము ఆ పరీక్షను జయించాక మాత్రమే అతని విశ్వాసము "పరిపూర్ణమైన విశ్వాసము"గా చెప్పబడింది. 22వ వచనము చూడండి. నీతిమంతులుగా తీర్చుటలో క్రైస్తవుల కొరకు పని చేసే విశ్వాసపు నాణ్యత ఇదే.

మనము క్రీస్తునందు నీతిమంతులుగా తీర్చబడిన స్థితిని మరియు ప్రక్రియను రెండిటిని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది (రోమా 5:18, 19). ఒక నమ్మకస్థుడైన మారునమస్సు పొందిన క్రైస్తవుడు దేవునితో గల సంబంధము యొక్క స్థితి ఎప్పుడైనా సరే 100% నీతిమంతులుగాను మరియు పరిశుద్ధులుగాను ఉంటుంది. 1 యోహాను 3:7-10; 1 కొరింథీ. 1:2 చూడండి. నీతి అనేది మనము ఏమి చేస్తాము అనే దానితో ఉంటుంది మరియు పరిశుద్ధత అనేది మనము ఏమైయున్నాము అనే దానితో ఉంటుంది. మారుమనస్సును గూర్చి బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పే నిర్వచనము ఏమిటంటే ఒక వ్యక్తి తాను పొందిన పాపమునకు సంబంధించి అతని లేక ఆమె మార్పు చెందిన జీవితంలో తన మారుమనస్సు తప్పకుండా సాక్ష్య మివ్వబడాలి (లూకా 3:8). ఫలము లేకపోతే, మారుమనస్సు లేనట్లే.

అదే సమయంలో మనము నీతిని మరింత సంపూర్ణముగా అభ్యాసము చేసే ప్రక్రియలోను, అలాగే యేసువలె మరింతగా మారే ప్రక్రియలోను ఉన్నాము (గలతీ. 4:9). మనము మహిమ నుండి అధిక మహిమలోనికి వెళ్లుచుండగా మనము దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నామని గ్రహిస్తాము; అయినప్పటికి, మనము ఈ ఎదుగుదల ప్రక్రియలో ఉండగా, మన స్థితి ఏమిటంటే, "మనము పరిశుద్ధులమును నిందారహితులమై"యున్నాము. మన సమర్పణ మరియు విశ్వాసమును దేవుడు ఎలా దృష్టించుతాడో మన స్థితి తెలియజేస్తుంది. సిద్ధాంతముల యందు మనకున్న విశ్వాసమును బట్టి, మన "స్వభావము"ను మనము చూసుకునే మన దృష్టి దేవుడు చూసే దృష్టివలెనె ఉంటుంది. ఎఫెసీ. 1:4; రోమా 3:23; 2 కొరింథీ. 3:18 చూడండి. ఈ విధముగా మన "స్వభావము"ను చూసే ఈ దృష్టి మన ఆత్మీయ ఎదుగుదలకు గురియైయున్నది. క్రైస్తవులుగా మనల్ని మనము తిరిగి తయారు చేసుకునే ప్రక్రియలో కొనసాగుతున్నాము (గలతీ. 6:15).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. పటము పై భాగములో ఉన్న మొదటి వరుసలో యోహాను 3:5లోని గొప్ప ఆజ్ఞపూర్వకమైన మాట యేసు చేత చెప్పబడటం మనము చూస్తాము. నీటి మూలముగాను మరియు ఆత్మ మూలముగాను జన్మించుట అనే దానికి సంబంధించి దేవుని భాగము మరియు మానవుని భాగమును గూర్చి అపొ. కార్య. 2:47 మరియు రోమా 10:13లో ఉన్న వాక్యము ఏమి బయలుపరుస్తుంది?
2. "రక్షింపబడుట" అనేది దేవుని రాజ్యమునకు ఎలా సంబంధించినదైయున్నది?
3. తప్పిపోయిన ఒక వ్యక్తి ప్రభువు నామమున ప్రార్థన చేయడానికి ఒకటి ప్రకటించబ డవలసిన అవసరత ఉంది. ఏమి ప్రకటించబడాలి? ఈ ప్రశ్న మనల్ని పటములో ఎడవవైపుకు తీసుకువెళుతుంది.

4. అపొ. కార్య. 20:21లో “రక్షింపబడుటలో” మానవుని భాగమును గూర్చి మనకు మరింత చెప్పబడింది. ఆ వ్యక్తి యొక్క క్రొత్త జన్మ ప్రక్రియలోని అతని లేదా ఆమె యొక్క రెండు బాధ్యతలు ఏమిటి?

5. ఈ ప్రశ్నల వరుస అనేది ఒక క్రైస్తవుడు సువార్తీకరణ సాధనముగా వాడేలా సహాయం చేయుటకు ఉద్దేశించబడింది. ఒక తప్పిపోయిన వ్యక్తి ఏ పరిస్థితి నుండి రక్షింపబడ్డాడు? చార్టులో ఎడమ ప్రక్కన క్రింది వైపున చూడండి. ఈ “చీకటి”లో ఉన్న పాత్రలను పేర్కొనండి.

6. మారుమనస్సు అనేది ప్రకటించబడిన వర్తమానమునందు విశ్వాసముంచుట చేత మనస్సులో చేయబడే నిర్ణయము. అంధకార సంబంధమైన సాతాను రాజ్యములోని ఒక వ్యక్తి క్రీస్తు శత్రువులు మరియు దుష్ట మార్గములలో ఉన్న పాడైన తరము నుండి కాక ఇంకా దేని నుండి రక్షించబడవలసిన అవసరత ఉంది? ఈ ప్రశ్నకు పటము యొక్క మధ్య భాగములో జవాబు చెప్పబడింది.

7. ఒక వ్యక్తి యొక్క మనస్సు మరియు హృదయములో విశ్వాసము మరియు మారుమనస్సు వృద్ధి చెందిన తరువాత వారు బాప్తిస్మమును పొందవలసిన అవసరత ఏమిటి?

8. విశ్వసించిన నపుంసకుని నిమిత్తము ఫిలిప్పు చేత బాప్తిస్మము ఎలా సంపూర్తి చేయబడింది? యోహాను 3:5లో యేసు చెప్పిన నీటి భావము ఏమిటంటే ఒక వ్యక్తి నీటిలోనికి దిగి వెళ్లగలుగు నీరైయున్నదని కనిపిస్తుంది (అపొ. కార్య. 6:5; 21:8).

9. విశ్వసించి మారుమనస్సు పొందిన వ్యక్తి తన సొంత పాపముల నుండి మరియు మరణము యొక్క సాతాను శక్తి నుండి విడిపించబడుటకు నీటిక్రింద ఏ ఆత్మీయ మైన సంగతి సంభవించెను? హెబ్రీ. 2:14,15 చూడండి.

10. “మారు మనస్సు” అనే మాటకు అర్థమేమిటంటే దేవుని చేత జన్మించడము. ఈ పటములోని లేఖనముల ప్రకారము దేవుడు ఎవరిని కనడం జరుగుతుంది? మారు మనస్సు పొందిన వ్యక్తి లేదా తిరిగి జన్మించిన వ్యక్తి దేవుని కుమారుడు మరియు అబ్రాహాము కుమారుడు అనే గుర్తింపును కలిగియుంటాడని దయచేసి అర్థము చేసుకొనండి (రోమా 8:16; గలతీ. 3:26-29). ఇప్పుడు మనము పటములో పై భాగమందు కుడి ప్రక్కకు వెళతాము.

11. అన్యులకు ప్రకటించుమనే పౌలు యొక్క ఆజ్ఞ మరల అపొ. కార్య. 26:18లో పేర్కొనబడిందని గమనించండి. ఈ “మారు మనస్సు” పొందిన వ్యక్తి దేనిలోనికి బదిలీ అవ్వడం జరిగింది?

12. ఈ వ్యక్తి తన ఆత్మయందు దేవునిలో సజీవుడుగా అవ్వడం జరిగింది; అయినప్ప టికి, వారు ఇంకా ఆదాముకు చెందిన శరీరములోనే ఉన్నారు; కాబట్టి, వారు ఇంకా మంచి చెడుల తెలివిని కలిగియున్నారు (ఆది. 3:22; 1 కొరింథీ. 15:22, 45-49). ఈ కారణమును బట్టి క్రైస్తవులకు యేసు యాజకత్వము అవసరమై యున్నది. నమ్మకస్థులైన క్రైస్తవుల కొరకు పని చేసే సిద్ధాంతము ఏమిటి?

పటములో క్రింది వైపున కుడి ప్రక్కన ఉన్న సిద్ధాంతమును చూడటంతో మన పటమును ఉపయోగించటం ముగిస్తాము. ఈ శ్రేష్టమైన చక్కటి సిద్ధాంతమును గూర్చిన మరింత సమాచారము కొరకు దయచేసి 4వ భాగము, ఆరవ పాఠమును చూడండి. ఈ పటమును ఉపయోగించడానికి ఈ పాఠములో రెండవ పేజిని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.